www.aksharadarbar.com
సోమవారం 02, సెప్టెంబర్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :180 | పేజీలు : 05 | వెల : 05



యువ సైంటిస్ట్ ను బలితీసుకున్న వరద

- జాతీయస్థాయిలో శాస్త్రవేత్తగా రాణిస్తున్న అశ్విని
- తండ్రితో కలిసి హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు వెళ్తుండగా ఆకేరువాగులో కొట్టుకుపోయిన కారు
- రోజంతా పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, ఎన్డీఆర్ బృందాల గాలింపు చర్యలు
- ఆదివారం సాయంత్రం బిడ్డ, సోమవారం ఉదయం తండ్రి మృతదేహాలు లభ్యం..
- స్వస్థలం ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం గంగారం తండాలో తీవ్ర విషాదం

05

మారుమూల గిరిజన తండాలో పుట్టిన ఆమె అనతికాలంలోనే యంగ్ సైంటిస్ట్‌గా దేశవ్యాప్తంగా ఖ్యాతి గడించింది. యూనివర్సిటీ లెవల్‌లో ఆరు బంగారు పతకాలతోపాటు పీహెచ్డీ సాధించి జాతీయస్థాయిలో పరిశోధన శాస్త్రవేత్తగా మొదటిస్థానంలో నిలిచింది. అంతర్జాతీయ సెమినార్‌లోనూ నాలుగో స్థానం పొంది ప్రత్యేక గుర్తింపు దక్కించుకుంది. ఇలాంటి అద్భుతమైన ఆమె బంగారు భవిష్యత్ వరదలో గల్లంతైంది. ఊహించని ప్రమాదం మృత్యువు రూపంలో కబలించింది. ఆమెతోపాటు తండ్రిని ఆకేరు వాగు బలితీసుకుంది. మానుకోట జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం వద్ద ఆకేరు వాగులో గల్లంతై తండ్రీ కూతుళ్లు మృతిచెందిన ఘటన ప్రతి ఒక్కరిని కలిచివేస్తోంది. ఉజ్వల భవిష్యత్ ఉన్న యువ సైంటిస్ట్ వరదల్లో చిక్కుకొని తనువు చాలించడం కుటుంబంతోపాటు, బంధువులు, స్నేహితుల్లో తీరని దుఖాన్ని మిగిల్చింది. ప్రయాణం సాఫీగా సాగితే నిన్న సాయంత్రం శంషాబాద్ నుంచి విమానంలో బయలుదేరి ఈరోజు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని రాయ్‌పూర్‌లో జాతీయస్థాయి సైన్స్ సెమినార్‌లో యువ శాస్త్రవేత్త అశ్విని ప్రసంగించాల్సి ఉంది. కానీ ఊహకందని ప్రమాదం ఆ కుటుంబంలో తీరని విషాదాన్ని మిగిల్చింది. రెండు నిండు ప్రాణాలను మింగేసింది.

—అక్షరదర్బార్, మహబూబాబాద్

వరద నష్టం రూ.5వేల కోట్లు

- రాష్ట్రంలో పర్యటించాల్సిందిగా ప్రధానికి ఆహ్వానం
- నష్టపోయిన పంటకు ఎకరాకు రూ.10 వేల చొప్పున పరిహారం
- వరద ప్రాంతాల్లో ముఖ్యమంత్రి పర్యటన
- ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో పంట, ఆస్తి నష్టంపై క్షేత్రస్థాయి పరిశీలన
- రాత్రి ఖమ్మంలో బస.. రేపు ఉమ్మడి వరంగల్ జిల్లాకు రాక

తక్షణం రూ. 2వేల కోట్లు విడుదల చేయాలి | **జాతీయ విపత్తుగా ప్రకటించాలి** | **కేంద్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి**

రాష్ట్రంలో మూడు రోజులుగా కురుస్తున్న వానలు, వరదలతో ఇప్పటి వరకు రూ.5 వేల కోట్ల నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా వేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తక్షణం కేంద్ర ప్రభుత్వం రూ. 2 వేల కోట్లు కేటాయించాలని విజ్ఞప్తిచేశారు. నష్టపోయిన పంటకు ఎకరాకు రూ. 10 వేల చొప్పున పరిహారం అందించనున్నట్లు ప్రకటించారు. తెలంగాణలో జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించామని సీఎం చెప్పారు. హైదరాబాద్‌లో రివ్యూ అనంతరం రోడ్డు మార్గం ద్వారా ఖమ్మం జిల్లాకు వెళ్తున్న క్రమంలో సూర్యాపేట జిల్లాలో ముఖ్యమంత్రి కాసేపు ఆగారు. జిల్లాలో జరిగిన పంట, ఆస్తి నష్టం వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. సాగర్ ఎడమకాలువ తెగడం వల్ల

02

జరిగిన పంట నష్టంపైన ఆరా తీశారు. సూర్యాపేట జిల్లాలో 30 సెం.మీ. అతి భారీ వర్షం కురిసిందని, అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉన్నారని తెలిపారు. పంట, ఆస్తి నష్టం పై అధికారులు ప్రాథమిక నివేదిక ఇచ్చారని, మంత్రులు, ప్రజాప్రతినిధులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచామన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారని సీఎం పేర్కొన్నారు. జిల్లాల పర్యటనకు ముందు ప్రధాని మోదీకి లేఖ రాసిన రేవంత్ తెలంగాణలో పరిస్థితులను వివరించారు. వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని కోరారు.

- అక్షరదర్బార్, హైదరాబాద్

02

యుద్ధప్రాతిపదికన రైల్వేట్రాక్ మరమ్మతు

- కేసముద్రం- ఇంటికన్నె మధ్య ధ్వంసమైన రైల్వే లైన్..
- సహాయక చర్యలు చేపడుతున్న 300 మంది కార్మికులు
- కాజీపేట నుంచి ప్రత్యేక రైళ్లలో ఇసుక, కంకర తరలింపు
- వాతావరణం అనుకూలిస్తే రాత్రి వరకు పనులు పూర్తి..
- రేపటి నుంచి యథావిధిగా రైళ్ల రాకపోకలు

02

ప్రయాణాలకు బ్రేక్..

- 432 రైళ్లు రద్దు.. 140 రైళ్ల దారి మళ్లింపు..
- దక్షిణ మధ్య రైల్వే అధికారుల వెల్లడి
- హైదరాబాద్ - విజయవాడ మధ్య 560కిపైగా బస్సులు రద్దుచేసిన టీజీఎస్ ఆర్టీసీ

02

సైబర్ నేరస్తుల జంట అరెస్టు

- తప్పుడు వెబ్‌సైట్లతో బురిడీ..
- దేశవ్యాప్తంగా కోట్లల్లో డబ్బు కొల్లగొట్టిన వైనం
- తెలంగాణలో 15 నేరాల్లో మూడు కోట్లకుపైగా వసూళ్లు
- చెన్నైలో అదుపులోకి తీసుకున్న పోలీసులు
- వివరాలు వెల్లడించిన సీపీ అంబర్ కిశోర్ ఝా

05

క్యాష్ కొట్టు.. పట్టా పట్టు!

- చెరువైనా.. అసైన్డ్ ల్యాండైనా.. ప్రభుత్వ భూమైనా ఓకే..
- కాటారం మండలంలో రెవెన్యూ అధికారి లీలలు
- కబ్జాదారులకు అండగా నిలుస్తున్న వైనం
- మండలంలో హాట్ టాపిక్ గా ఆఫీసర్ తీరు..
- కబ్జా చెరలో తిమ్మన్నగుంట, ఎర్రగుంట, ఊర చెరువులు
- భూములు రక్షించాలని ప్రజావాణిలో ఫిర్యాదు
- హైడ్రాలాంటి స్వతంత్ర సంస్థ రావాలంటున్న ప్రజలు

05

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

వరద నష్టం రూ.5వేల కోట్లు

- తక్షణం రూ. 2 వేల కోట్లు విడుదల చేయాలి
- జాతీయ విపత్తుగా ప్రకటించాలి
- కేంద్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
- రాష్ట్రంలో పర్యటించాల్సిందిగా ప్రధానికి ఆహ్వానం
- నష్టపోయిన పంటకు ఎకరాకు రూ. 10 వేల చొప్పున పరిహారం
- వరద ప్రాంతాల్లో ముఖ్యమంత్రి పర్యటన
- ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో
- పంట, ఆస్తి నష్టంపై క్షేత్రస్థాయి పరిశీలన
- రాత్రి ఖమ్మంలో బస.. రేపు ఉమ్మడి వరంగల్ జిల్లాకు రాక

వరదల నష్టంపై రివ్యూలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అక్షరదర్బార్, హైదరాబాద్: రాష్ట్రంలో మూడు రోజులుగా కురుస్తున్న వానలు, వరదలతో ఇప్పటి వరకు రూ. 5 వేల కోట్ల నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా వేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తక్షణం కేంద్ర ప్రభుత్వం రూ. 2 వేల కోట్లు కేటాయించాలని విజ్ఞప్తిచేశారు. నష్టపోయిన పంటకు ఎకరాకు రూ. 10 వేల చొప్పున పరిహారం అందించనున్నట్లు ప్రకటించారు. తెలంగాణలో జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించామని సీఎం చెప్పారు. హైదరాబాద్‌లో రివ్యూ అనంతరం రోడ్డు మార్గం ద్వారా ఖమ్మం జిల్లాకు వెళ్తున్న క్రమంలో సూర్యాపేట జిల్లాలో ముఖ్యమంత్రి కాసేపు ఆగారు. జిల్లాలో జరిగిన పంట, ఆస్తి నష్టం వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. సాగర్ ఎడమకాలువ తెగడం వల్ల జరిగిన పంట నష్టంపైన ఆరా తీశారు. సూర్యాపేట జిల్లాలో 30 సెం.మీ. అతి భారీ వర్షం కురిసిందని, అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉన్నారని తెలిపారు. పంట, ఆస్తి నష్టం పై అధికారులు ప్రాథమిక నివేదిక ఇచ్చారని, మంత్రులు, ప్రజాప్రతినిధులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచామన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారని సీఎం పేర్కొన్నారు. జిల్లాల పర్యటనకు ముందు ప్రధాని మోదీకి లేఖ రాసిన రేవంత్ తెలంగాణలో పరిస్థితులను వివరించారు. వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని కోరారు.

బాధితులకు భరోసా..

ప్రజలను ఆదుకునేలా సూర్యాపేట కలెక్టర్‌కు తక్షణ సాయంగా రూ. 5 కోట్లు కేటాయిస్తున్నట్లు సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఖమ్మం, నల్లగొండ పరిస్థితి పైన ప్రధాని మోదీ, అమిత్ షా, రాహుల్ గాంధీకి వివరించి సాయం కోరినట్లు తెలిపారు. వర్షాల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం, పశువులు చనిపోతే రూ. 50 వేల సాయం, పంట నష్టం జరిగితే ప్రతి ఎకరానికి రూ. 10 వేల సాయం, ఇళ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. వరద బాధితులకు సాయం చేయడానికి ముందుకు వచ్చిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడికి ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్రానికి నిధులు తీసుకు వచ్చేందుకు పని చేయాలని, రాజకీయాలకు ఇది సమయం కాదని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

వరద ప్రాంతాల్లో సీఎం పర్యటన

వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాల పర్యటనకు వెళ్లారు. రాష్ట్రంలో వర్షాలపై హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమీక్ష ముగిసిన అనంతరం రోడ్డు మార్గం ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి ఖమ్మం బయలుదేరారు. ఖమ్మం చేరుకున్న తర్వాత వరద ప్రభావిత ప్రాంతాలను ముఖ్యమంత్రి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. మున్నేరు వాగు చేసిన విధ్వంసాన్ని అధికారులు సీఎంకు వివరించారు. అనంతరం ఆయా ప్రాంతాలను సీఎం రేవంత్ రెడ్డి పర్యవేక్షించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు రాష్ట్రప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి ఈరోజు రాత్రికి ఖమ్మంలోనే బసచేయనున్నారు. రేపు మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో సీఎం పర్యటించనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో ఆయా జిల్లాల అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.

యుద్ధ ప్రాతిపదికన రైల్వేట్రాక్ మరమ్మత్తు

- కేసముద్రం- ఇంటికన్నె మధ్య ధ్వంసమైన రైల్వే లైన్ ..
- సహాయక చర్యలు చేపడుతున్న 300 మంది కార్మికులు
- కాజీపేట నుంచి ప్రత్యేక రైళ్లలో ఇసుక, కంకర తరలింపు
- వాతావరణం అనుకూలిస్తే రాత్రి వరకు పనులు పూర్తి..
- రేపటి నుంచి యథావిధిగా రైళ్ల రాకపోకలు

అక్షరదర్బార్, కేసముద్రం: మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం– ఇంటికన్నె రైల్వే స్టేషన్ల మధ్య ధ్వంసమైన రైల్వే ట్రాక్ పనులు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయి. జిల్లావ్యాప్తంగా కుండపోత వర్షానికి కేసముద్రం – ఇంటికన్నె మార్గంలోని రైల్వే ట్రాక్ ఆదివారం పూర్తిగా ధ్వంసమైన సంగతి తెలిసిందే. దీంతో రైళ్లన్నీ ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. రైళ్ల రాకపోకలను యధావిధిగా కొనసాగించేందుకు హుటాహుటిన రంగంలోకి దిగిన రైల్వే అధికారులు, సిబ్బంది మరమ్మతు పనుల్లో నిమగ్నమయ్యారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు పనులు ప్రారంభించిన అధికారులు.. ప్రత్యేక రైళ్లల్లో కాజీపేట నుంచి ఇసుక, కంకర తెప్పించారు. రాత్రి పగలు తేడాలేకుండా సుమారు 300 మంది కార్మికులు రెండు భారీ క్రేన్ల సాయంతో మరమ్మతు చేస్తున్నారు. వాతావరణం అనుకూలిస్తే ఈ రాత్రి వరకు పనులు పూర్తిచేసి మంగళవారం నుంచి యధావిధిగా రైళ్ల రాకపోకలను పునరుద్దరించే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ భద్రునాయక్ కన్నుమూత

అక్షరదర్బార్, వరంగల్ : కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్, మాజీ చరిత్ర విభాగాధిపతి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గుగులోతు భద్రునాయక్ కన్నుమూశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సామాజిక ఉద్యమకారుడిగా అనేక జాతి ఉద్యమాలతోపాటు హక్కుల ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఎంతో మంది విద్యార్థులకు మార్గదర్శకం వహించి ప్రోత్సాహించారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తుదిశ్వాస విడిచారు. భద్రునాయక్ అకస్మిక మృతి పట్ల పలువురు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు పలువురు ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు.

9న కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవం

- అప్పటిలోగా పనులను పూర్తి చేయాలి
- ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి
- కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనుల పరిశీలన

కళాక్షేత్రం నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అజిత్ రెడ్డి

అక్షరదర్బార్, హనుమకొండ: ఈనెల 9వ తేదీన కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవం నాటికి అన్ని పనులను పూర్తి చేసి సిద్ధంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ బాలసముద్రంలో నిర్మిస్తున్న కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కళా క్షేత్రంలోని వివిధ విభాగాలను సందర్శించి వాటి గురించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అజిత్ రెడ్డి మాట్లాడుతూ .. కళాక్షేత్రంలోని ఏవైనా అదనపు పనులు ఉంటే నాలుగు రోజుల్లోగా పూర్తిచేయాలన్నారు. సెప్టెంబర్ 9వ తేదీ నాటికి ప్రారంభోత్సవానికి అంతా సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు, నిర్మాణ సంస్థ ప్రతినిధులకు సూచించారు. వీరి వెంట పీవో అజిత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

ప్రయాణాలకు బ్రేక్..

- 432 రైళ్లు రద్దు.. 140 రైళ్ల దారి మళ్లింపు..
- దక్షిణ మధ్య రైల్వే అధికారుల వెల్లడి
- హైదరాబాద్ - విజయవాడ మధ్య 560కిపైగా బస్సులు రద్దుచేసిన టీజీఎస్ ఆర్టీసీ

అక్షరదర్బార్, హైదరాబాద్ : తెలంగాణ, ఏపీలో భారీ వర్షాలు, వరదల ప్రభావం రైళ్ల రాకపోకలపై పడింది. భారీ వర్షాలతో ఇప్పటి వరకు 432 రైళ్లు రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. దీంతోపాటు 140 రైళ్లు దారి మళ్లించగా, మరో 13 రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు తెలిపింది. రద్దయినవాటిలో సూపర్ ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. కాగా, సోమవారం ఉదయం 96 రైళ్లను రద్దు చేసినట్లు వెల్లడించారు. మరోపక్క తెలంగాణలో కీలమైన హైదరాబాద్–విజయవాడ మార్గంలోని జాతీయ రహదారిపై పలుచోట్ల వరద ప్రవహిస్తోంది. దీంతో టీజీఎస్ ఆర్టీసీ 560కిపైగా సర్వీస్‌లను రద్దు చేసింది. రద్దైన వాటిలో వరంగల్ జిల్లాలో 150, ఖమ్మంలో 160, రంగారెడ్డి జిల్లాలో 70కిపైగా ఉన్నాయి.

అధైర్య పడొద్దు.. అండగా నేనుంటా..

వరద బాధితులకు మంత్రి సీతక్క భరోసా

అక్షర దర్బార్,కేసముద్రం: రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మహబూబాబాద్ జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదైంది.. ఈ నేపథ్యంలో సోమవారం మంత్రి సీతక్క, ఎమ్మెల్యే, ఎంపీతో కలిసి కేసముద్రం మండల కేంద్రంలో పర్యటించారు. వరద బాధితులను మంత్రి సీతక్క పరామర్శించి భరోసానిచ్చారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను, కూలిన ఇండ్లను పరిశీలించారు. పంట నష్టం ఆస్తి నష్టపోయిన బాధితులు మంత్రి సీతక్కకు తమ గోడు వెల్లబోసుకున్నారు. బాధితులకు ధైర్యం చెప్పి ప్రభుత్వం తరఫున అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నష్ట బాధితులు అధైర్యపడొద్దని.. అండగా ప్రభుత్వం ఉంటుందని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ రాంనాథ్ కేకన్, అల్లం నాగేశ్వరరావు, గంట సంజీవరెడ్డి, అంబటి మహేందర్ రెడ్డి, బండారు వెంకన్న, బట్టు శ్రీను, బండారు దయాకర్, నమ్మి గౌడ్, తరాల వీరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులతో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

ముంపు ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, భూపాలపల్లి/మహదేవపూర్ : గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం మహదేవ్ పూర్ మండలం కాళేశ్వరం వద్ద గోదావరి ఉధృతిని అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ముంపు ప్రాంతమైన పుసుకుపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రాథోడ్ ప్రహ్లాద్, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ సూర్య ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, సిడబ్ల్యూసీ సైట్ ఇంజనీర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న కలెక్టర్

నివాళులర్పిస్తున్న సంఘం నాయకులు

అమరవీరుల త్యాగాలు మరువలేనివి

స్వాతంత్ర సమరయోధుల వారసుల సంఘం

అక్షర దర్బార్, పరకాల : అమరవీరుల త్యాగాలు, బలిదానాలు మరువలేనివని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, బానిస బంధాల విముక్తి కోసం సాగిన పోరాటంలో అసువులు బాసిన త్యాగధనులు, అమరవీరులు చిరస్మరణీయులు. అనంతరం రేపాల నరసింహారాములు అధ్యక్షతన జరిగిన అమరవీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో వయోవృద్ధుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు బూసి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోడపాక సమ్మయ్య, కోశాధికారి ఎర్ర సుధాకర్, ఏరుకొండ రామదాసు, జంగేటి సారంగపాణి, బి సారయ్య ,రేగూరి రాఘవరెడ్డి, పోరండ్ల కైలాసం ,కట్టంగూరు నరసింహ రెడ్డి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ముదురుకోళ్ల సంపత్, శివ, అలీ మున్నీసా, సాంబక్క, లక్ష్మి ,దాసరి మల్లికాంబ, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలి

ఆమ్ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతి పత్రం అందజేత

అక్షర దర్బార్, భూపాలపల్లి: భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ వద్ద బస్సు షెల్టర్ ను ఏర్పాటు చేయాలని ఆప్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చారు. పార్టీ జిల్లా కన్వీనర్ నాగుల అరవింద్ మాట్లాడుతూ.. బస్సు షెల్టర్ కోసం ఎన్నో ఏళ్లుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోతోందని వాపోయారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అంబేద్కర్ సెంటర్ వద్ద బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంత్రి రాకేష్, యువజన విభాగం జిల్లా కన్వీనర్ సాయి తేజ పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న ఆప్ నాయకులు

అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్లకండి

-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.

అక్షర దర్బార్ గీసుకొండ : భారీ వర్షాల నేపథ్యంలో అవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావొద్దని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. వర్షాలతో రోడ్లు, చెరువులను వెంటనే తాత్కాలిక మరమ్మతు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన గీసుగొండ మండలం మనుగొండ గ్రామంలో దెబ్బతిన్న నాగయ్యపల్లి రోడ్డును, కోతకు గురైన నర్సింహుల చెరువు కట్టను పరిశీలించారు. వెంటనే తాత్కాలిక మరమ్మతు పనులు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భీమా గాని సౌజన్య, మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రేవూరి

జర్నలిస్టులకు డబుల్ బెడ్రూం

ఇండ్లు మంజూరు చేయాలి

జాతీయ బీసీ సంఘం జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య

అక్షర దర్బార్, మల్హర్ : వర్కింగ్ జర్నలిస్టులదరికి డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయాలని భూపాలపల్లి జిల్లా జాతీయ బీసీ సంఘం ఇంచార్జి విజయగిరి సమ్మయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల పాలనలో జర్నలిస్టులను విస్మరించిందన్నారు. ప్రజా పాలన చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి రూ. వెయ్యి కోట్లు, అర్హులైన జర్నలిస్టులకు హెల్త్, అక్రెడిటేషన్ కార్డులు, ప్రమాద బీమా అందజేయాలని కోరారు..

మాట్లాడుతున్న విజయగిరి సమ్మయ్య

నిండుకుండలా గణపసముద్రం

అక్షర దర్బార్, ఘనపురం: గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కాకతీయులు నిర్మించిన గణప సముద్రం సరస్సు నిండు కుండలా తలపిస్తోంది. సరస్సు పూర్తిస్థాయి నీటిమట్టం 30 అడుగులు కాగా 27 అడుగులకు చేరింది. ప్రస్తుతం బుద్ధారం, వంగపల్లిచెరువు, బాగిర్తి పేట చెరువులు మత్తళ్లు పోస్తుండడంతో గణప సముద్రం సరస్సుకు వరద ఉధృతి పెరుగుతోంది.

నిండుకుండలా మారిన గణప సముద్రం

వర్ష బాధితులతో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

బాధితులను ఆదుకోవాలి : సీపీఐ

అక్షర దర్బార్, కేసముద్రం : కేసముద్రం మండల కేంద్రంలో భారీ వర్షానికి నష్టపోయిన కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో చిరు వ్యాపారుల షాపులను సందర్శించారు. ఈ సందర్భంగా చొప్పరి శేఖర్,మంద భాస్కర్ మాట్లాడుతూ.. భారీ వర్షం కురవడం వల్ల షాపులు, ఇండ్లలోకి వరద నీరు చేరి నిత్యావసర వస్తువులు పాడయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కాసు సాయిచరణ్, దాసరి లింగస్వామి, సామ సారయ్య, పిన్నోజు బాలా చారి, ప్రేమ్, యాకయ్య పాల్గొన్నారు.

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

వీడని ముసురు..

- నిలిచిన బొగ్గు ఉత్పత్తి
- నేలమట్టమైన ఇండ్లు

తాడిచెర్లలో నేలమట్టమైన దేవర రాజనర్సుకు చెందిన ఇల్లు

అక్షర దర్బార్, మల్హర్ : గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తోడుగా కరీంనగర్ ఎల్ఎండి మిడ్ మానేరు డ్యామ్ నీరు విడుదల చేయడం ద్వారా మానేరుతోపాటు వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ముసురు వీడకుండా కురవడంతో జన జీవనం పూర్తిగా స్తంభించింది. ప్రజలు ఇంటి నుంచి అడుగు బయటకు పెట్టలేని పరిస్థితి. మండలంలోని తాడిచెర్ల, , కొయ్యూర్, మల్లారం, వల్లెంకుంట కుంభంపల్లి గ్రామాల్లో మానేరు పరివాహక ప్రాంతాల్లో పొలాలు, అంతర్గత రోడ్లు ధ్వంసం అయ్యాయి. తాడిచెర్ల గ్రామానికి చెందిన దేవర రాజనర్సు ఇంటితోపాటు పలువురు ఇండ్లు, ఇంటి గోడలు నెలమట్టమైయ్యాయి. చెరువులు, కుంటలు, బొగ్గులవాగు, కాపురం, అరేవాగు, మానేరు తదితర జలాశయాలు నిండు కుండలా దర్శనమిచ్చాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో తాడిచెర్ల ఓసీపీ బ్లాక్-1లో బొగ్గు ఉత్పత్తి అంతరాయం కలిగి 12 వేల టన్నుల బొగ్గు, 2.40 లక్షల మట్టి తవ్వకాలకు ఆటంకం కలిగినట్లుగా అధికారులు తెలిపారు.

బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోండి..

ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన రాజబాపు

అక్షర దర్బార్, కాటారం : గ్రామాల్లో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రానికి చెందిన రామిళ్ల రాజబాపు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కాటారం మండలంలో మద్యం వ్యాపారులు సిండికేటుగా ఏర్పడి అక్రమాలకు పాల్పడుతున్నారని, మద్యం వ్యాపారులే బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారని వినతి పత్రం లో పేర్కొన్నారు. మద్యం ప్రియులు అధికంగా తాగే కింగ్ ఫిషర్ కంపెనీకి సంబంధించిన బీర్లు బ్రాండ్ షాపులలో అమ్మడం లేదని కేవలం బెల్ట్ షాపులకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బెల్ట్ షాపులలో రూ.160 ధర ఉండే కేఫ్ లైట్ బీరు రూ.210 అమ్ముతున్నారని తెలిపారు. బ్రాండెడ్ మద్యంను వ్యాపారులు అధిక ధరలకు బెల్ట్ షాపులకు అమ్మడం వలన, బెల్ట్ షాపుల నిర్వాహకులు మరింత అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తూ మద్యం ప్రియులను దోచుకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు రాజబాపు తెలిపాడు.

విద్యుత్ షాక్ తో మహిళ మృతి

అక్షర దర్బార్, నర్సంపేట : :ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మహిళ మృతి చెందిన ఘటన దుగ్గొండి మండలం గుడిమహేశ్వరం గ్రామంలో సోమవారం ఉదయం చోటుచేసుకున్నది. కుటుంబసభ్యులు, ఎస్సై వెంకటేశ్వర్లు వివరాల ప్రకారం.. గుడిమహేశ్వరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కూరతోట రామస్వామి తల్లి ప్రమీల (65) విద్యుత్ బోర్డు వద్ద ప్రమాదవశాత్తు కరెంటు వైరు తగలడంతో షాక్ కు గురైంది. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతురాలి కుమారుడు రామస్వామి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

'పంచాయతీ'లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

మంథని అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ మల్కా మోహన్ రావు

సమావేశంలో మాట్లాడుతున్న మోహన్ రావు

అక్షర దర్బార్, మల్హర్ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు లక్ష్యంగా పని చేయాలని ఆ పార్టీ మంథని అసెంబ్లీ కన్వీనర్, సభ్యత్వ నమోదు ఇంచార్జీ మల్కా మోహన్ రావు అన్నారు. సోమవారం తాడిచెర్లలో మండల అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సభ్యత్వ నమోదుకు 8800002024 కు మిస్డ్ కాల్ పద్దతి ద్వారా సభ్యత్వ నమోదు గురించి వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సభ్యత్వ నమోదు బీజేపీ మండల్ కో కన్వీనర్ లింగన్నపేట అశోక్ మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఎస్కే నిషాన్ పాషా, రాళ్ల బండి ప్రశాంత్, మల్లెవేణి రమేష్, కోట నవీన్, గాదరవేణి రాజయ్య, మంతెన శ్రావణ్, అంగజాల రాకేష్, కుంట నాగరాజ్, చిగిరి సంజీవ్, చొప్పరి తిరుపతి, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

బీజేపీలో చేరిన వారికి కండువా కప్పుతున్న రాణా ప్రతాప్ రెడ్డి

స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకే ప్రాధాన్యత

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి

అక్షర దర్బార్, దుగ్గొండి: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకే అధిక ప్రాధాన్యత ఇస్తామని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి తెలిపారు. సోమవారం బీజేపీ మండల ఉపాధ్యక్షులు కాత్తరూజి చిరంజీవి ఆధ్వర్యంలో స్వామిరావుపల్లి, జాపర్పల్లి గ్రామాలకు చెందిన ప్రణయ్, అంబరగొండ రాజు, జమలాపురం నరేష్, తప్పెర్ల రాంచరణ్, అజయ్, శ్రావణ్, మంచర్ల రాకేష్, దాసరి రాంప్రసాద్, తప్పెర్ల వరప్రసాద్, మార్ల నాగరాజు, దాసరి స్నేహిత్, తప్పెట్ల శరత్ బీజేపీలో చేరగా వారికి రాణా ప్రతాప్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సింగరేణిలో ఉత్పత్తి పెరిగేలా కృషి చేయాలి

నెలవారీ ఉత్పత్తి, ఉత్పాదకతపై జీఎం సమీక్ష

మాట్లాడుతున్న ఏరియా జనరల్ మేనేజర్

అక్షర దర్బార్, భూపాలపల్లి: సింగరేణి భూపాలపల్లి ఏరియాలో బొగ్గు ఉత్పత్తి పెరిగేలా ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్ హుస్సేన్ అన్నారు. సోమవారం స్థానిక జీఎం కార్యాలయంలో ఉత్పత్తి, ఉత్పాదకతపై నెలవారి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులు గైర్హాజర్ శాతాన్ని తగ్గించి ఉత్పత్తి పెంచే విధంగా కార్మికులకు అవగాహన కల్పించాలని కోరారు. కారుణ్య నియమకాలు వెంట వెంటనే ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమావేశంలో ఏజీఎం జ్యోతి, డీజీఎం సురేఖ, అధికార ప్రతినిధి కాపూరి మారుతి, గుండు రాజు, శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

బాధితులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు

అక్షర దర్బార్, మల్హర్ : మండలంలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అండగా నిలుస్తున్నారు. వల్లెంకుంట గ్రామానికి చెందిన గద్దం హర్షన్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులు మంత్రి దృష్టికి తీసుకపోయారు. వెంటనే దుద్దిళ్ల స్పందించి వైద్య ఖర్చుల కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2.50 లక్షల ఎల్ఓసిని అందజేశారు.

కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో వాటా కేటాయించాలి

అక్షర దర్బార్, భూపాలపల్లి: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో వాటాను కేటాయించాలని తెలంగాణ గోదావరి లోయ బొగ్గు ఘని కార్మిక సంఘం (టీజీవీల్బీకేఎస్) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రగిరి శంకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ.. సింగరేణిలో తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సంస్థ లాభాల్లో వాటా కేటాయించాలని కోరారు. తక్కువ వేతనాలతో దుర్భర జీవితాన్ని గడుపుతున్న కాంట్రాక్ట్ కార్మికులపై సింగరేణి యాజమాన్యం దయ చూపాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సాంబయ్య కుమార్, స్వామి, రజనీకాంత్, కరుణాకర్, అనిల్, నవీన్, శ్రీకర్, ఉస్మాన్, గోపి, అశోక్, రాజు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు

అమరులను స్మరించుకోవాలి

ఆర్ పి జయంత్ లాల్

అక్షర దర్బార్, పరకాల : నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసి అసువులు బాసిన పరకాల యోధులను స్మరించుకోవాలని శివాజీ యువసేన గౌరవ అధ్యక్షుడు ఆర్పీ జయంత్ లాల్ అన్నారు. పరకాల అమరుల త్యాగాలు, బలిదానాలు వృధా పోకుండా భావితరాలకు చిరస్మరణీయంగా నిలిచిపోయేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శివాజీ సభ్యులు వెల్దండి హేమంత్, ఖాసిం, ఉమామహేశ్వర్, ఆశ్రిత్, శ్రీహాస్, అఖిల్, నిఖిల్, వంశీ , పవన్, సమీర్, ఆదర్శ్, సాయి చరణ్, అక్రమ్, బన్నీ తదితరులు పాల్గొన్నారు

నివాళులర్పిస్తున్న శివాజీ యువసేన నాయకులు

బంగారు భవిష్యత్ గల్లంతు

- యువ సైంటిస్ట్‌ను బలితీసుకున్న వరద
- జాతీయస్థాయిలో శాస్త్రవేత్తగా రాణిస్తున్న అశ్విని
- తండ్రితో కలిసి హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు వెళ్తుండగా ఆకేరువాగులో కొట్టుకుపోయిన కారు
- రోజంతా పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, ఎన్టీఆర్ బృందాల గాలింపు చర్యలు
- ఆదివారం సాయంత్రం బిడ్డ, సోమవారం ఉదయం తండ్రి మృతదేహాలు లభ్యం..
- స్వస్థలం ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం గంగారం తండాలో తీవ్ర విషాదం

అక్షరదర్బార్, మహబూబాబాద్ : మారుమూల గిరిజన తండాలో పుట్టిన ఆమె అనతికాలంలోనే యంగ్ సైంటిస్ట్‌గా దేశవ్యాప్తంగా ఖ్యాతి గడించింది. యూనివర్సిటీ లెవల్‌లో ఆరు బంగారు పతకాలతోపాటు పీహెచ్డీ సాధించి జాతీయస్థాయిలో పరిశోధన శాస్త్రవేత్తగా మొదటిస్థానంలో నిలిచింది. అంతర్జాతీయ సెమినార్‌లోనూ నాలుగో స్థానం పొంది ప్రత్యేక గుర్తింపు దక్కించుకుంది. ఇలాంటి అద్భుతమైన ఆమె బంగారు భవిష్యత్ వరదలో గల్లంతైంది. ఊహించని ప్రమాదం మృత్యువు రూపంలో కబలించింది. ఆమెతోపాటు తండ్రినీ ఆకేరు వాగు బలితీసుకుంది. మానుకోట జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం వద్ద ఆకేరు వాగులో గల్లంతై తండ్రీ కూతుళ్లు మృతిచెందిన ఘటన ప్రతి ఒక్కరినీ కలిచివేస్తోంది. ఉజ్వల భవిష్యత్ ఉన్న యువ సైంటిస్ట్ వరదల్లో చిక్కుకొని తనువు చాలించడం కుటుంబంతోపాటు, బంధువులు, స్నేహితుల్లో తీరని దుఖాన్ని మిగిల్చింది. ప్రయాణం సాఫీగా సాగితే నిన్న సాయంత్రం శంషాబాద్ నుండి విమానంలో బయలుదేరి ఈరోజు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని రాయ్‌పూర్‌లో జాతీయస్థాయి సైన్స్ సెమినార్‌లో యువ శాస్త్రవేత్త అశ్విని ప్రసంగించాల్సి ఉంది. కానీ ఊహకందని ప్రమాదం ఆ కుటుంబంలో తీరని విషాధాన్ని మిగిల్చింది. రెండు నిండు ప్రాణాలను మింగేసింది.

మృతి చెందిన అశ్విని

నిన్న బిడ్డ.. ఇయ్యాల తండ్రి..

ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం గంగారం తండాకు చెందిన నూనావత్ మోతిలాల్ (55) మేజ దంపతులకు కుమారుడు అశోక్ కుమార్, కుమార్తె అశ్విని (30) ఉన్నారు. కుమారుడు విద్యుత్ శాఖలో ఏఈగా విధులు నిర్వహిస్తున్నాడు. కుమార్తె అశ్విని ఛత్తీస్‌గఢ్‌లోని రాయపూర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో శాస్త్రవేత్తగా ఉద్యోగం చేస్తోంది. తన సోదరుడి నిశ్చితార్థం కోసం స్వగ్రామం గంగారం తండాకు వచ్చింది. శుభకార్యం ముగించుకొని శంషాబాద్ నుంచి రాయపూర్ వెళ్లేందుకు ఫ్లైట్ టికెట్ బుక్ చేసుకుంది. ఈక్రమంలోనే తండ్రి మోతీలాల్ తానే స్వయంగా బిడ్డను కారులో హైదరాబాద్‌లో దించేందుకు బయలుదేరారు. మరిపెడ మీదుగా హైదరాబాద్ వెళ్తుండగా పురుషోత్తమాయగూడెం వద్ద ఆకేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో గమనించని వారు నేరుగా వెళ్లి ప్రవాహంలో చిక్కుకున్నారు. కారులో నుంచి బయటకు దిగిన తండ్రి మోతీలాల్ వరదల్లో చిక్కుకున్నామని రక్షించాలని పరిస్థితిని కుటుంబ సభ్యులకు వివరించారు. వెంటనే వారు మరిపెడలో ఉన్న బంధువులకు ఫోన్ చేసి విషయం చెప్పి తిరిగి మోతీలాల్‌కు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, ఎన్టీఆర్ బృందాలు వాగును జల్లెడ పట్టాయి. సాయంత్రానికి వరద ప్రవాహం తగ్గడంతో వంతెన సమీపంలో కారు కనిపించింది. బాల్యధర్మారం సమీపంలోని ఆయిల్ ఫాం తోటలో యువ సైంటిస్ట్ అశ్విని మృతదేహం లభ్యమైంది. రాత్రి వరకు మోతీలాల్ కోసం గాలింపు చేపట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈ క్రమంలోనే సోమవారం ఉదయం తిరిగి గాలింపు చర్యలు చేపట్టిన రెస్క్యూ టీంకు మోతిలాల్ మృతదేహం లభించింది. తండ్రీ కూతురు మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తిచేసి స్వస్థలానికి తరలించడంతో గంగారంతండాలో తీవ్ర విషాధం అలుముకుంది. కుటుంబసభ్యులు, బంధువుల రోదనలు ప్రతి ఒక్కరరినీ కంటతడి పెట్టించాయి.

క్యాష్ కొట్టు.. పట్టా పట్టు..!

- చెరువైనా.. అసైన్డ్ ల్యాండైనా.. ప్రభుత్వ భూమైనా ఓకే..
- కాటారంలో రెవెన్యూ అధికారి లీలలు
- కబ్జాదారులకు అండగా నిలుస్తున్న వైనం
- కబ్జా చెరలో తిమ్మన్నగుంట, ఎర్రగుంట, ఊర చెరువులు
- భూములు రక్షించాలని ప్రజావాణిలో ఫిర్యాదు
- హైడ్రాలాంటి స్వతంత్ర సంస్థ రావాలంటున్న ప్రజలు
- భూఆక్రమణదారులపై ఉక్కుపాదం మోపాలంటూ డిమాండ్

అక్షర దర్బార్, కాటారం : హైడ్రా ప్రస్తుతం ఆక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరిగెస్తున్నది. అయితే హైడ్రా కేవలం హైదరాబాద్ లాంటి నగరానికే పరిమితం కాకుండా యావత్ రాష్ట్రానికి వర్తింపచేసేలా చర్యలు తీసుకుంటే బాగుటుందని రాష్ట్ర ప్రజానీకం సోషల్ మీడియా ద్వారా తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు. కాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలో చెరువులను కొందరు వ్యక్తులు చెరబట్టారు. చెరువు శిఖం భూములను దర్జాగా కబ్జాకు గురవుతున్న తీరు హాట్ టాపిక్ గా మారింది. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతుండటంతో ఈ తతంగంపై కొందరు ప్రజావాణిలోనూ ఫిర్యాదులు చేయడం గమనార్హం.

ఆక్రమణదారులకు అండగా...

భూపాలపల్లి జిల్లాలో రెవెన్యూ శాఖకు చెందిన ఓ అధికారి భూ అక్రమార్కులకు అండగా ఉంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అది చెరువా..? అసైన్డ్ ల్యాండా..? ప్రభుత్వ భూమినా అవసరమే లేదన్నట్లు సదరు అధికారి వ్యవహర ిస్తున్నారు. క్యాష్ కొట్టండి పట్టా పట్టుకుపోండంటూ వారికి బాజాప్తా అక్రమ పట్టాలు చేస్తున్న తీరు మండలంలో సర్వత్ర చర్చనీయాంశమవుతోంది. ప్రభుత్వం యంత్రాంగం చూస్తూ ఉండిపోతున్న తీరు విమర్శలకు తావిస్తోంది. కాటారం మండలంలోని తిమ్మన్నకుంట, ఊర, ఎర్ర చెరువులు కబ్జాకు గురయ్యాయని వారికి అండగా రెవెన్యూ శాఖలోని ఓ అధికారి ఉన్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలపై మీడియా ప్రశ్నిస్తే చాలు సదరు ఆక్రమణదారుల రాజకీయ పలుబడితో బెదిరింపులకు దిగుతాడని సమాచారం. దీంతో ప్రశ్నించాల్సిన వ్యవస్థ భయపడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని చర్చించుకుంటున్నారు.

హద్దులు కేటాయించాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని తిమ్మన్నకుంట, ఊర, ఎర్ర చెరువులకు హద్దులు కేటాయించాలని కాటారం మండల బీఆర్ఎస్ నాయకులు జోడు శ్రీనివాస్, రామిల్ల కిరణ్, జక్కు శ్రావణ్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో చెరువుల పరిరక్షణ కోసం వినతిపత్రాన్ని అందజేశారు. ప్రకృతి ప్రసాదమైన కాటారం చెరువులు కొందరు ఆక్రమణదారులు తమ చెరలోకి తీసుకుని కబ్జాలకు పాల్పడుతున్నారని వారి నుండి చెరువులని పరిరక్షించాలని వినతిపత్రంలో కోరారు. తిమ్మన్నకుంట చెరువును మినీ స్టేడియంగా తీర్చిదిద్దాలని అప్పటి కలెక్టర్ భవీష్ మిశ్రా హామీ ఇచ్చారని సదరు భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆక్రమణదారులపై చర్యలు తీసుకుని చెరువు, ప్రభుత్వ భూములని పరిరక్షించాలని వారు కోరారు.

ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న కాటారం వాసులు

సైబర్ నేరస్తుల జంట అరెస్టు

- తప్పుడు వెబ్ సైట్లతో ఖరిడీ..
- దేశవ్యాప్తంగా కోట్లల్లో డబ్బు కొల్లగొట్టిన వైనం
- తెలంగాణలో 15 నేరాల్లో మూడు కోట్లకుపైగా వసూళ్ళు
- చెన్నైలో అదుపులోకి తీసుకున్న పోలీసులు
- వివరాలు వెల్లడించిన సీపీ ఝా

అక్షరదర్బార్, హన్మకొండ: తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు అందిస్తామని మోసానికి పాల్పడుతూ అన్‌లైన్‌లో దేశవ్యాప్తంగా ప్రజల నుండి కోట్ల రూపాయలను కొల్లగొట్టిన తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఇద్దరు సైబర్ నేరగాళ్ళను సైబర్ విభాగం పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. వీరి నుండి చెక్ బుక్కులు, క్రెడిట్, డెబిట్ కార్డులు, పెన్ డ్రైవ్‌లను, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడించారు. తమిళనాడు రాష్ట్రం తాంబరం పట్టణానికి చెందిన జసిల్ (38), ప్రీతి (32) దంపతులిద్దరూ కొద్దికాలంగా సైబర్ మోసాలకు పాల్‌డుత ున్నారు. తప్పుడు వెబ్‌సైట్లలో ప్రజలతో భారీ మొత్తంలో డబ్బు పెట్టుబడి పెట్టించి, వీటి కోసం నిందితులు రెండు ప్రైవేట్ బ్యాంకుల్లో ఖాతాలు తెరిచి ఈ ఖాతాల్లో జమయిన డబ్బును విత్ డ్రా చేసి జంట జల్సాలకు పాల్పడుతోంది. ఇదే రీతిలో హనుమకొండకు చెందిన ఒక వ్యక్తి ఈ సైబర్ నేరగాళ్ళ తప్పుడు ప్రచారాన్ని నమ్మి సుమారు రూ. 28 లక్షలను పెట్టుబడి పెట్టి మోసపోయినట్లుగా

వివరాలు వెల్లడిస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

గుర్తించాడు. దీంతో వరంగల్ సైబర్ క్రైమ్ విభాగం పోలీసులను అశ్రయించడంతో సైబర్ క్రైం ఏసీపీ విజయ్‌కుమార్ అధ్వర్యంలో దర్యాప్తు చేపట్టిన పోలీసులు టెక్నాలజీ అధారంగా నిందితులను గుర్తించారు. ఈ కిలాడీ జంటను చెన్నెయ్‌లోని సలయూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్టు చేసీ స్థానిక జిల్లా కోర్టులో హాజరుపర్చిన అనంతరం సైబర్ విభాగం పోలీసులు నిందితులను సోమవారం ఉదయం వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు తీసుకవచ్చారు. పోలీసులు విచారించగా నిందితులు వరంగల్ కమిషనరేట్ పరిధిలో రెండు నేరాలకు పాల్పడినట్లుగా అంగీకరించడంతో పాటు, దేశవ్యాప్తంగా సూమారు 150కిపైగా నేరాలకు పాల్పడి కోట్ల రూపాయలు కొల్లగొట్టినట్లు ఒప్పుకున్నారు. తెలంగాణలో 15 నేరాల్లో మూడు కోట్లకుపైగా డబ్బు వసూళ్ళు చేసినట్లు అంగీకరించారు. ఈసందర్భంగా ఈ సైబర్ నేరస్తుల జంటను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సైబర్ క్రైమ్స్ ఏసీపీ విజయ్ కుమార్, ఇన్స్‌స్పెక్టర్ రవి కుమార్, ఎస్ఐలు చరణ్‌కుమార్, శివకుమార్, ఏఏఓ సల్మాన్‌పాషా, కానిస్టేబుళ్ళు రాజు, ఆంజనేయులు, దినేష్, అనూషను పోలీస్ కమిషనర్ అభినందించారు.

కోనారెడ్డి చెరువును పరిశీలించిన స్వర్ణ

చెరువు భూములు ఆక్రమించిన వారిని వదలబోమంటూ హెచ్చరిక

అక్షరదర్బార్, వర్ధన్నపేట : వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలోని కోనారెడ్డి చెరువును కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ సోమవారం పరిశీలించారు. ఈసదర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. చెరువు మరమ్మతు పునులు యుద్ధప్రాతిపధికన చేపట్టాలని కోరారు. చెరువు శాశ్వత అభివృద్ది పనుల కోసం సీఎం, మంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేస్తామని పేర్కొన్నారు. చెరువు భూములు ఆక్రమించిన వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి లేదని ఆమె హెచ్చరించారు. ఈసమావేశంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.